ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು–560003

# KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

Malleshwaram, Bengaluru-560003

## ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ 2022–23

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

ಸಮಯ: 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

**Code No. : 04-L**

CCE-RF

ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿಗಳಿಗೆ

---

### విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

[ Turn over

I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : $6 \times 1 = 6$

1. నవాషాఢం — ఇది ఈ సంధియగును

   (ఎ) సవర్ణదీర్ఘ సంధి

   (బి) గుణ సంధి

   (సి) వృద్ధి సంధి

   (డి) యణాదేశ సంధి

2. మధురక్షణము — ఇది ఈ సమాసమగును

   (ఎ) ద్వంద్వ సమాసం

   (బి) తత్పురుష సమాసం

   (సి) కర్మధారయ సమాసం

   (డి) ద్విగు సమాసం

3. రారాణీ — ఇది ఈ గణమగును

(ఎ) స గణం

(బి) మ గణం

(సి) త గణం

(డి) న గణం

4. పాలు, పెరుగు, వెన్న, నీళ్ళు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) పెరుగు

(బి) పాలు

(సి) నీళ్ళు

(డి) వెన్న

5. చేతన్, చేన్, తోడన్, తోన్ — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) చతుర్థి

(బి) తృతీయా

(సి) షష్ఠి

(డి) పంచమీ

6. రామాయణంలోని భాగాలను ఇలా పిలుస్తారు

(ఎ) సర్గలు

(బి) స్కంధాలు

(సి) కాండలు

(డి) పర్వాలు

**II.** కింది వాటికి పద సంబంధాలను రాయండి : **4 × 1 = 4**

7. అ, ఈ, ఏ లు : త్రికములు :: క, చ, ట, త, ప లు : ........................ .

8. సహజం × అసహజం :: జ్ఞానం × : ........................ .

9. మృగం : మెకం :: శక్తి : ........................ .

10. అనిమిషనది = గంగానది :: రత్నాకరం = : ........................ .

**III.** కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : **7 × 1 = 7**

11. గంగా స్నానం ఎలాంటిది ?

12. మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ?

13. వాణిజ్యవేత్త ఎలాంటివాడు ?

14. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?

15. ఆంగ్లంలో సామెతను ఏమంటారు ?

16. ఈ ప్రపంచంలో నిస్వార్థజీవులెవరు ?

17. పాండ్యునికి సాయంగా వెళ్ళిందెవరు ?

**IV.** కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : **10 × 2 = 20**

18. గంగా తుంగలు ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?

19. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?

20. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?

21. కణ్వుడు ఎలాంటి తపస్వి ? ఈయన ఏ పాశాన్ని తెంచుకోలేకపోయాడు ?

22. కల్పన చావ్లా జన్మస్థలం ఏది ? ఆమె తల్లిదండ్రులెవరు ?

23. ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?

24. ఉత్తరోత్తరం బలీయాలు ఏవి ?

25. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

26. వృద్ధ మాతాపితల పరిస్థితి ఎలాంటిది ?

27. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?

V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : $2 \times 3 = 6$

28. ఎఱ్ఱాప్రెగ్గడ

29. శ్రీదేవులపల్లి రామానుజరావు

VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : $1 \times 3 = 3$

30. డెందముకొండవాగయి పడిన్ ప్రవహింపగ పొంగికర్ణుడా

**VII.** కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : **1 × 3 = 3**

31. ఇది నీరజోత్కరకాంతిన్ మృదురత్నపు కంబళమ్ము మెయిగన్పట్టున్

**VIII.** కింది సామెతలలో ఒకదాన్ని వివరించండి : **1 × 3 = 3**

32. అనువుగాని చోట అధికులమనరాదు.

*లేదా*

చల్లకోసము వచ్చి ముంతదాచగనేలా ?

**IX.** కింది వానికి సందర్భములను వివరించండి : **6 × 3 = 18**

33. ప్రకటించి చెప్పెద బాటించి వినుడు.

34. తెలిసి బిడ్డడంత దలగకున్న.

35. మట్టి దివ్వె నిలుచు మాటకల్ల.

36. "ధనమూల మిదం జగత్"

37. పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.

38. కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.

**X.** కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు
విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు
పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు
మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. భూషలుగావు మర్త్యులకు ..................................
.................................................................
.................................................................
.................................... నశియించునన్నియున్.

లేదా

ఆకాశంబును భూమియున్ ..................................
.................................................................
.................................................................
................................ యనంతా భక్తచింతామణీ!

**XII.** కింది ప్రశ్నలలో ఏనేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.

*లేదా*

దుర్యోధనుని దుష్ట స్వభావాన్ని గురించి తెల్పండి.

42. ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి.

*లేదా*

కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు ?

**XIII.** కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. వర్ణనా ప్రాధాన్యం కలది ప్రబంధం. పద్దెనిమిది రకాల వర్ణనలతో కూడినది ప్రబంధం. కవి ఊహలలో తప్ప వాస్తవానికి, అనుభవంతో లేని వాటిని ప్రబంధ కవులు వర్ణిస్తారు. సరోవరంలో హంసలుంటాయని, చకోరపక్షులు వెన్నెల తాగుతాయని, చాతక పక్షి వాన నీటిని మాత్రమే తాగుతుందని, స్త్రీల స్పర్శ వల్ల పూవులు పూస్తాయని ప్రబంధాలలో

వర్ణించబడుతాయి. పూరాణేతిహాసాల నుంచి చిన్నకథను ఆధారం చేసుకొని స్వతంత్రమైన వర్ణనలు పెంచి రచించడాన్ని ప్రబంధం అంటారు. ఈ కథావస్తువు లేదా ఇతి వృత్తం ప్రఖ్యాతం కావచ్చు. కేవలం కల్పితం కావచ్చు. లేదా మిశ్రమం కావచ్చు. సామాన్యంగా ప్రబంధాలలో కథ ఏకనాయకాశ్రయమై ఉంటుంది. ఎన్ని ఉప కథలున్నా ఏకసూత్రం ఉండాలి. దాన్నే వస్త్వైక్యత అన్నారు.

ప్రశ్నలు :

అ) ప్రబంధాలలో వేటిని వర్ణించబడుతాయి ?

ఆ) ప్రబంధం అంటే ఏమిటి ?

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ పాఠశాలలో జరిగిన బాలలదినోత్సవం గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

*లేదా*

విద్యుత్‌కోతను నివారించమని కోరుతూ విద్యుత్‌శాఖాధికారికి లేఖ రాయండి.

**XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. గ్రంథాలయాలు

లేదా

ఉగ్రవాదం – నిర్మూలన